మడిపల్లిలో అలరించిన ధూంధాం...



3లో

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

జులై 2లోగా డిగ్రీ ప్రవేశాలను నిర్ధారించుకోండి



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 183 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 29 జూన్ 2026

# ఎస్ఎల్ బీసీ - డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

## - మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం

- నల్లగొండలో 'ప్రజా పాలన- ప్రగతి పాలన' సభలో సీఎం రేవంత్ రెడ్డి
- ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం..బీఆర్ఎస్, బీజేపీకి బహిరంగ సవాల్
- రూ.1,306 కోట్లతో హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన
- కనగల్ మండలంలో పైలాన్ ఆవిష్కరణ



**నల్లగొండ,జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** 'నల్లగొండ జిల్లాకు సాగు నీరందించే ఎస్ఎల్‌బీసీ–డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తున్నాం' అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కనగల్‌లో రూ.1,306 కోట్ల వ్యయంతో హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో చేపట్టనున్న ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ సమీపంలో మిగతా2లో...

# ప్రజల సహకారం దేశ ఐక్యతకు నిదర్శనం

- బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు ధన్యవాదాలు
- పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిగికట్టుగా ఎదుర్కొంటున్నాం
- భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్:'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమాసియా సంక్షభంతో ఎదురైన ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన దక్కిందని ప్రధాని మోడీ అన్నారు. ఒక ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను, విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలని తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఆచరణలో పెట్టిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ప్రసారమైన 135వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే భారత్ సాధించిన పలు కీలక విజయాలను కూడా ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటున్నట్టు ప్రధాని మోడీ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని చెప్పారు. తన పిలుపులకు కేవలం మద్దతు ఇవ్వడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రజలను బంగారం కొనుగోళు తగ్గించాలని, ఇంధన మిగతా2లో...

# హెలికాప్టర్ కూలి 14 మంది దుర్మరణం



**హైదరాబాద్,జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**సౌదీ అరేబియాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. దేశంలోని ప్రముఖ తీరప్రాంత పారిశ్రామిక నగరం 'రాస్ తానూరా' సమీపంలో జరిగిన ఘోర హెలికాప్టర్ ప్రమాదంలో 14 మంది దుర్మరణం పాలయ్యారు. ప్రమాదానికి గురైన సదరు మిగతా2లో...

# తెలంగాణలోనూ వస్తాం

- పార్టీ కార్యాలయాలు.. భవిష్యత్ తరాల కేంద్రాలు: బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్
- శంషాబాద్‌లో బీజేపీ జిల్లా రూరల్ కార్యాలయం ప్రారంభం
- మరో ఎనిమిది జిల్లాల్లో వర్చువల్‌గా ప్రారంభం



**శంషాబాద్,జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన పద్ధతిలోనే తెలంగాణలో కూడా వస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో నిర్మించిన రంగారెడ్డి జిల్లా రూరల్ బీజేపీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. దీంతోపాటు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, సిద్దిపేట్, మెదక్, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో పార్టీ జిల్లా కార్యాలయాలను శంషాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాలూ బీజేపీ మయం అయ్యాయని తెలిపారు. పార్టీ కార్యాలయాలు అంటే ఇటుక గోడలు కాదని, అది పార్టీకి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉండి అభివృద్ధిలో కీలకంగా మారాలని సూచించారు. పార్టీ కార్యాలయాలు అంటే భవిష్యత్ తరాల కేంద్రాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అధికారంలోకి మిగతా2లో...



# పీవీ అడుగుజాడల్లో నడుస్తాం: కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అడుగుజాడల్లో నడుస్తామని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత తెలిపారు. పీవీ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పీవీ చిత్ర పటానికి కవిత పూలమాలలేసి మిగతా2లో...

# పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

- చిన్నారులకు పోలియో చుక్కలు తప్పక వేయించాలి
- హైదరాబాద్ బోరబండలోని పీహెచ్‌సీలో పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్యారోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్,జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోలియో రహిత సమాజమే మన ముందున్న లక్ష్యం అని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. ఆదివారం రాష్ట్రస్థాయి పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్ బోరబండలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ నవీన్ యాదవ్‌తో కలసి ఆయన ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మిగతా2లో...

# రాష్ట్రంలో విస్తారంగా వర్షం

- ఆదివారం 450 ప్రాంతాల్లో కురిసిన వాన
- నిజామాబాద్, జగిత్యాల, ఖమ్మం, ములుగు, జనగామ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం
- వచ్చే మూడ్రోజులు పలు జిల్లాలకు భారీ వర్ష సూచన



2లో

# బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి

- మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్రం
- 2900 ఎకరాల భూమి అప్పగింత
- 12 లక్షల చెట్లు నరికివేత
- 2028లో మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి
- వికారాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2లో



2లో

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

- సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభం
- జంతర్ మంతర్ వద్ద నీటి, పారిశుధ్య సౌకర్యాలను నిలిపివేసిన ఢిల్లీ పోలీసులు
- ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ లలో రైతు నాయకుల గృహ నిర్బంధం
- తొమ్మిదో రోజుకు చేరిన సీజేపీ ఆందోళన

# ఎస్ఎల్ బీసీ – డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నల్లగొండ--దేవరకొండ ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన హ్యామ్ రోడ్ల ప్రాజెక్టు పైలాన్‌ను సీఎం ఆవిష్కరించారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6092.37 కిలోమీటర్ల మేర 441 రహదారుల విస్తరణ అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం నల్లగొండ పట్టణంలో మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. తర్వాత నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన 'ప్రజాపాలన--ప్రగతిపాలన' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మూసీ నది ప్రక్షాళనను తన జీవిత లక్ష్యంగా తీసుకొని అమలు చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ భవిష్యత్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో ప్రభుత్వం వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో నల్లగొండ జిల్లా త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. తొలి ఉద్యమంలో మంత్రి పదవిని త్యజించిన కొండా లక్ష్మణ్ బాపూజీ, మలి ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ఆమరణ నిరాహార దీక్ష చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి సేవలను కొనియాడారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య తదితర అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

**ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎప్పుడైనా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమని సీఎం ప్రకటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలన, బీజేపీ కేంద్ర పాలన, కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలన, ఎన్నికల హామీల అమలుపై బహిరంగ చర్చకు రావాలని బీఆర్ఎస్, బీజేపీకి సవాల్ విసిరారు. గత ప్రభుత్వాలు ఇవ్వని లక్షలాది కొత్త రేషన్ కార్డులను తమ ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. సంవత్సరానికి రూ.16 వేల కోట్ల వ్యయంతో 3.28 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని, ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలు పేద కుటుంబాలకు మేలు చేస్తున్నాయని అన్నారు. ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. రూ.69 వేల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల్లోకి నెట్టారన్నారు. కట్టిన మూడు సంవత్సరాల్లోనే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినడం గత ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఉద్యమ త్యాగాల పేరుతో కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు, అందుకే ప్రజలు వారిని తిరస్కరించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు.

**రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు** రైతు రుణమాఫీ, రైతు భరోసా, పెట్టుబడి సాయం, బోనస్, వరి కొనుగోళ్లతో రైతులకు అండగా నిలిచామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 30 నెలల్లో రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశామని చెప్పారు. దేశంలో అత్యధిక వరి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలవగా, అందులో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యతో పాటు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ గురుకులాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని అన్నారు.

**మూసీ ప్రక్షాళనే తమ జీవిత లక్ష్యం** మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారని, అందుకే దాన్ని శుద్ధి చేసేందుకే తమ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలకు మేలు చేసే ఇలాంటి పథకాలను అడ్డుకోవడం కొన్ని పార్టీలకు అలవాటుగా మారిందని, ఎవరు అడ్డు వచ్చినా మూసీ ప్రక్ష?ళన ఆగదని స్పష్టంచేశారు. ఎస్సీ ఉపవర్గాల వర్గీకరణ, కులగణన వంటి చారిత్రక నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. బలహీన వర్గాలకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కాగా, ముఖ్యమంత్రి పర్యటనలో అధికారుల నిర్లక్ష్యం వల్ల కనగల్లు మండల మహిళా సర్పంచులకు ఎంట్రీ పాసులు మంజూరు కాక నిరాశతో వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అజ్మీరా లక్ష్మణ్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ మేయర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి, బాలు నాయక్, ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, మదర్‌డెయిరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి

**వికారాబాద్, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలూ కలిసి మూసీకి ఉరేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్ర ప్రభుత్వం 2900 ఎకరాల భూమి అప్పగించిందని తెలిపారు. దీని కోసం 12లక్షల చెట్లు నరికివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని గౌలి కార్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ జిల్లా అధ్యక్ష?్నడు డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, సర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కేటీఆర్, మెతుకు ఆనంద్ ఎన్నెపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ అప్పులు చేశాడని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదేపదే చెప్పడం సరైంది కాదన్నారు. అప్పులు చేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేండ్లలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు.

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు నేవీ రాడర్‌కు భూములు అడిగితే ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బీజేపీతో కుమ్మక్కై దామగుండంలో నేవీ రాడర్‌కు భూములిచ్చిందని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గ పరిధిలో పదివేల ఎకరాలకు నీళ్లు అందించే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. తాము 90శాతం పనులు పూర్తి చేశామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ ప్రాజెక్టును పక్కన పెట్టిందని అన్నారు. కేసులకు కార్యకర్తలు, నాయకులు భయపడవద్దని తెలిపారు.

2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. వికారాబాద్ నియోజకవర్గంలో 284 పోలింగ్ బూత్‌ల్లో పది మందితో 2,840 కమిటీలు వేసుకోవడం మంచి పరిణామమన్నారు. వికారాబాద్ వెళ్తున్న క్రమంలో మొయినాబాద్‌లోని తెలంగాణ అమరవీరుడు యాదిరె డ్డి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. యాదిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చా రు. మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గట్టు రామచంద్రరావు, పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, డి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**న్యూఢిల్లీ,28(పిసిడబ్ల్యూ న్యూస్):** వైద్య ప్రవేశ పరీక్ష నీట్‌తో సహా పరీక్షా విధానంలో జరిగిన అవకతవకల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జంతర్‌మం తర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష?ను ప్రారంభించారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ క్రాకోచ్ జనతా పార్టీ (సీజేపీ) జూన్ 20 నుంచి ఆందోళన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ ఆందోళన ఆదివారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. తొలుత వాంగ్‌చుక్, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, సీజేపీ ప్రతినిధులు రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. అనంతరం జంతర్ మంతర్ వద్దకు చేరుకుని రెండు నిమిషాల మౌనం పాటించిన అనంతరం సోనమ్ వాంగ్‌చుక్ దీక్షను ప్రారంభించారు. ఆయన దీక్ష?కు మద్దతుగావందలాది మంది యువకులు, విద్యార్థులు జంతర్ మంతర్ వద్దకు చేరుకున్నారు. పలువురు రైతు నాయకులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం సీజేపీ వ్యవస్థాపకులు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ నిరాహార దీక్ష చేపట్టిన సోనమ్ వాంగ్‌చుక్ కు మద్దతు తెలిపేందుకు వస్తున్న ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్‌లకు చెందిన పలువురు రైతు నాయకులను జంతర్ మంతర్ చేరుకోకుండా నిరోధించేందుకు గృహ నిర్బంధంలో ఉంచుతున్నారని ఆరోపించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వివాదం మరువకముందే తాజాగా టెట్ పరీక్ష? పేపర్ లీక్ కారణంగా మహారాష్ట్ర టెట్ పరీక్షను రద్దు చేశారని, ఈ అవకతవకలపై జవాబుదారీతనం కోసం జరుగుతున్న నిరసనలో పాల్గొని మద్దతు తెలపాలని రైతులకు, విద్యార్థులకు, సంఘాలకు దీప్కే విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య కేవలం ఒక పరీక్షకు మాత్రమే పరిమితం కాదని, విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వాసంపై ఉన్న విస్తృత ఆందోళనలను ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. దేశ పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల విశ్వాసంపై తమకున్న తీవ్ర ఆందోళనలను తెలియజేయడమే తమ నిరసన లక్ష్యమని స్పష్టం చేశారు. సోనమ్ వాంగ్‌చుక్ తన నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన కొద్దిసేపటికే జంతర్ మంతర్ వద్ద ఢిల్లీ పోలీసులు నీటి, పారిశుధ్య సౌకర్యాలను నిలిపివేశారని అభిజీత్ ఆరోపించారు. ఈ విషయంపై ?అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేసినా నిరసన ప్రదేశంలో ప్రాథమిక సౌకర్యాలను నిలిపివేశారని ఆయన పేర్కొన్నారు.

# సుప్రీం కొలీజియంలో హైదరాబాదీ సీనియర్ న్యాయమూర్తి



**న్యూఢిల్లీ,జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సుప్రీంకోర్టు కొలీజియంలో న్యాయమూర్తి పిఎస్ నరసింహ సభ్యులు కానున్నారు. ఆదివారం జస్టిస్ జెకె మహేశ్వరి రిటైర్మెంట్‌తో కొలీజియంలో సభ్యులుగా సుప్రీంకోర్టులో ఐదవ సీనియర్ న్యాయమూర్తి నరసింహకు అవకాశం దక్కింది. ఈ బాధ్యతల్లో ఆయన 2028 మే 2వ తేదీ వరకూ ఉంటారని సుప్రీంకోర్టు అధికారిక కార్యాలయ వర్గాలు ఆదివారం తమ ప్రకటనలో తెలిపాయి. ఇప్పటి మార్పుల తరువాత కొలీజియంలో ఇకపై ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఎంఎం సుంద్రేష్‌తో పాటు జస్టిస్ పిఎస్ నరసింహ కూడా తాజాగా చేరుతారు. కొలీజియంలో సభ్యుడు అయ్యే న్యాయమూర్తి నరసింహ 1963 మే మూడున హైదరాబాద్‌లో జన్మించారు. విద్యాభ్యాసం ఎక్కువగా హైదరాబాద్‌లోనే సాగింది, నిజాం కాలేజీ విద్యార్థి అయిన నరసింహ ఢిల్లీ యూనివర్శిటీలో 1988లో క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు.

# ప్రజల సహకారం దేశ ఐక్యతకు నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

వినియోగాన్ని నియంత్రించాలని చేసిన విజ్ఞప్తులకు దేశ ప్రజలు సానుకూలంగా స్పందించారని చెప్పారు. కార్‌పూలింగ్, ఇంధన పొదుపు, విదేశీ ప్రయాణాల తగ్గింపు వంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి మేలు చేస్తున్నాయన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఇచ్చిన సూచనలకు ప్రజలు సహకరించడం దేశ ఐక్యతకు నిదర్శనమని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే దేశం ఇలాంటి సంక్షోభ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనగలదని ప్రధాని మోడీ అన్నారు. దేశ భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. 2026 తొలి ఆరు నెలలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో... ఈ కాలంలో భారత్ అనేక రంగాల్లో గొప్ప విజయాలు సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రక్షణ రంగంలో వచ్చిన పురోగతి దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆయన వివరించారు. స్వదేశీ ఉత్పత్తులు, ఆధునిక సాంకేతికత, బలమైన రక్షణ వ్యవస్థలతో భారత్ త్వరితగతిన ఆత్మనిర్భరత వైపు దూసుకుపోతోందని స్పష్టం చేశారు. ఇక ఇటీవల జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా 2,500కు పైగా ప్రదేశాల్లో వివిధ యోగా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. నలంద విశ్వవిద్యాలయం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రధాని ప్రశంసించారు.

# హెలికాప్టర్ కూలి 14 మంది దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

హెలికాప్టర్.. ప్రపంచంలోనే అతిపెద్ద సౌదీ చమురు దిగ్గజ సంస్థ అయిన 'సౌదీ అరామ్కో' కు చెందినదిగా అధికారిక వర్గాలు ధృవీకరించాయి. ప్రమాద సమాచారం అందిన వెంటనే అధికారులు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు ప్రమాదం జరిగినట్టు అధికారులు అంచనా వేశారు. అయితే ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# తెలంగాణలోనూ వస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రావడానికి పార్టీ కార్యకర్తలు, శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విశ్రాంతి విరామం లేకుండా రానున్న రోజుల్లో భోగాలను పక్కనపెట్టి త్యాగాలు చేసి పార్టీని అధికారంలో తీసుకురావడానికి రాష్ట్ర కమిటీ కృషి చేయాలని తెలిపారు. అంతకుముందు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, రంగారెడ్డి జిల్లా రూరల్ పార్టీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్, బొక్క నరసింహారెడ్డి, చింతల నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీ అడుగుజాడల్లో నడుస్తాం: కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

నివాళులర్పించారు. తెలంగాణ నుంచి ప్రధానిగా ఎన్నికైన పీవీ ఇక్కడి ప్రజల స్వాభిమానాన్ని ఢిల్లీలో చాటారని కవిత ఈ సందర్భంగా కొనియాడారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతను, గౌరవాన్ని ఏనాడూ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన అభిమానులుగా కాంగ్రెస్ పార్టీని ఎన్నటికీ తాము క్షమించబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా 41లక్షల మంది చిన్నారులకు 22వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు, 900 ట్రాన్సిట్ పాయింట్‌లలో పోలియో చుక్కలు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ పోలియో కార్యక్రమంలో 52 లక్షలకు పైగా వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 5 లక్షలకు పైగా ఉన్న చిన్నారుల కోసం 2,800 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలియో లేదనే భావన మనలో ఉండకూడదనీ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. పోలియో వల్ల కలిగే నష్టాలు, అలాగే అంగ వైకల్యంపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఇంటింటి సర్వేలో వైద్య సిబ్బంది మూడు రోజులు పర్యటించి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ, చైల్డ్ హెల్త్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విజయ నిర్మల, హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శ్రీధర్, డిప్యూటీ డీఎంఅం డ్‌హెచ్‌ఓ డాక్టర్ సాయిబాబా, డాక్టర్ సంధ్య పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విస్తారంగా వర్షం



**హైదరాబాద్,జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు 450 రెయిన్‌గేజ్ సెంటర్ల పరిధిలో వర్షపాతం నమోదైంది. ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది. నిజామాబాద్, జగిత్యాల, ఖమ్మం, ములుగు, జనగామ జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతలలో అత్యధికంగా 8 సెంటీమీటర్ల భారీ వర్షం నమోదైంది. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, నిర్మల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో, మంగళవారం ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, బుధవారం నాడు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం పడే సూచనలున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వాన పడే అవకాశముంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే సూచనలున్నాయి. టీజీడీపీఎస్ నివేదిక ప్రకారం అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు రావినూతల(ఖమ్మం) 8 సెంటీమీటర్లు, జానకంపేట(నిజామాబాద్) 7.8 సెంటీమీటర్లు, మాల్యాల్(జగిత్యాల) 7.78 సెంటీమీటర్లు, తాటికొండ(జనగాం) 7.6 సెంటీమీటర్లు, మోస్ర(నిజామాబాద్) 7.45 సెంటీమీటర్లు, సిరికొండ(నిజామాబాద్) 7.43 సెంటీమీటర్లు, తూంపల్లి(నిజామాబాద్) 7.33 సెంటీమీటర్లు

# 28 ఏళ్ల తర్వాత ఒక్కటైన ‘శాయంపేట‘ పూర్వ విద్యార్థులు

### గురువులకు ఘన సన్మానం.!
### జ్ఞాపకాల పందిరిలో మురిసిన వైనం



**హనుమకొండ, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** దాదాపు ఇరవై ఎనిమిది ఏళ్ల తర్వాత తమ చిన్ననాటి స్నేహితులను, చదువు చెప్పిన గురువులను చూసి ఆ పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ రోజంతా సందడిగా గడిపారు. హన్మకొండ జిల్లా ఖాజీపేట మండలం శాయంపేట జాగీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997-1998 విద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. **గురువందనం.. ఆశీర్వచనం** ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి, పాదాభివందనం చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ విద్యార్థులను చూసి గురువులు ఎంతగానో గర్వపడ్డారు. జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. తమపై విద్యార్థులు చూపిస్తున్న ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని వారు ఆకాంక్షించారు. **పాత జ్ఞాపకాల పలకరింపులు,** విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను, తరగతి గది అల్లరిని, స్కూల్ రోజుల్లోని మధుర స్మృతులను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. **సన్మానం పొందిన గురువులు:** కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మామిడాల రాజేంద్రమ్, బండ రవీందర్, నరేంద్ర స్వామి, కిరణ్ కుమార్, జవహర్, రఘు చందర్ రావు, ఉప్పలయ్యలను విద్యార్థులు ఘనంగా సత్కరించారు **.హాజరైన పూర్వ విద్యార్థులు:** ఈ ఆత్మీయ కలయికలో పూర్వ విద్యార్థులు మామిండ్ల సురేష్, గుజ్జెటి దశరథం, పిండి సురేశ్, గోనె శ్యామ్, బి శ్రీధర్, ఆర్ ఉత్తం, వి దయాకర్, బి. రజిత, కె. రజిత, ఇందిర, వేద కుమారితో పాటు పలువురు సహచర విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మడిపల్లిలో అలరించిన ధూంధాం...

### మత సామరస్యానికి ప్రతీక మొహరం పండుగ...
### తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందాం: డాక్టర్ నేరెళ్ల దామోదర్ యూఎస్ఏ...




**జమ్మికుంట టౌన్,జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మతసామరస్యానికి ప్రతీక మొహరం (పీరీల) పండుగ అని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందామని ఎన్నారై డాక్టర్ నేరెళ్ల దామోదర్ యూఎస్ఏ అన్నారు. మొహరం పండుగను పురస్కరించుకొని మడిపల్లి గ్రామ విలేకరుల ఆధ్వర్యంలో కళాకారులచే నిర్వహించిన ఆటపాట ధూంధాం కార్యక్రమాన్ని మడిపల్లి గ్రామ బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నారై డాక్టర్ నేరెళ్ల దామోదర్ యూఎస్ఏ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశశీ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని కులమత ప్రాంత భేదాలకు అతీతంగా ప్రజలంతా సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. పుట్టిన ఊరుని ఇక్కడ సంస్కృతిని ఎప్పటికీ మరువలేమని మడి పెల్లిలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహరం పండుగను ఇంత ఘనంగా నిర్వహించడం సంతోషకరమని గ్రామ విలేకరులు బాధ్యతాయుతమైన జర్నలిజం తో పాటు ఇలాంటి సంస్కృతిక కార్యక్రమాలను ముందుండి నడిపించడం అభినందనీయమని అన్నారు. తాను ఈ గ్రామంలో పుట్టిన బిడ్డగా తన తల్లిదండ్రులను స్మరిస్తూ గ్రామాభివృద్ధికి, కలలను ప్రోత్సహించడానికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేం దుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు అయ్యే ఖర్చులు తనవంతుగా సగం ఖర్చు భరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలోని స్మశాన వాటిక అభివృద్ధి నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు, నిరుపేద ప్రజల వైద్యానికి తన వంతు సహాయ సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం ఎన్నారై డాక్టర్ నేరెళ్ల దామోదర్ ను ప్రజాప్రతినిధులు విలేకరుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల-వెంకటేష్ ఉపసర్పంచ్ కస్తూరి శ్రీనాథ్, ఏఎంసీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, విలేకరులు ఒగ్గు రమేష్, ఎండి నసీరుద్దీన్, ఆశీబాల ప్రభాకర్ (ప్రభు) బోనగాని యాదగిరి, నేరెళ్ల రఘుపతి, గంగారపు రఘుబాబు,ఎండి అంకుష్, అంబాల శ్రీరామ్, కళాకారులు వడ్లకొండ అనిల్, శనిగరపు బాబ్జి, తుమ్మనపల్లి రాజు, రామంచ భరత్, యాకూబ్, దొగ్గల శ్రీధర్, మిట్టపల్లి బాలు, సంధ్య, రజిత, మంద జగన్, మారముల ప్రభు, గంగారపు రాజయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాలోని ప్రతి మండలంలో ఎస్ ఐఆర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి

### బిఎల్వోలు ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫామ్లు అందజేయాలి
### ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్
### జె.ఎస్ భూపాలపల్లి, మహాదేవ్ పూర్ లో ఎస్.ఐ.ఆర్ ఓరియన్ టేషన్ కార్యక్రమం విజయవంతం







**జయశంకర్ భూపాలపల్లి మహాదేవపూర్, జూలై 28(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) ఎస్ఐఆర్ ఎన్నోమరేషన్ ఫామ్ లు పంపిణీ ఇంటింటికి బిఎల్వోలు పంపిణీ చేసే విధంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని ప్రతి మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్ పై ప్రజలకు నెలకొన్న అపోహలను తొలగించడానికి ఒక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా బిఎల్ఏ -1 సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్థానిక వాలంటీర్లకు ఎస్ఐఆర్ పై నిర్వహించిన ఓరియంటేషన్ ప్రజెంటేషన్ శిక్షణ కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి -108 నియోజకవర్గంలోని జామా మస్జిద్ లో, మంథని నియోజకవర్గంలో ని మహాదేవపూర్ మండల కేంద్రంలోని జామ మస్జీద్ లో విజయవంతం అయింది. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పై యావత్తు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు బిఎల్ఓ లు అందించే ఎన్యుమరేషన్ ఫారాలు సక్రమంగా నింపి వారికి అందజేయాలన్నారు. ఎవరికైనా ఎస్ ఐ ఆర్ కు సంబంధించిన అంశంలో సందేహాలు ఉంటే మహాదేవపూర్ లో, భూపాలపల్లి లో తమ వాలంటీర్లు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బి ఎల్ ఎ-2 లుగా కొంతమందిని ఎంపిక చేసి వారికి ఐడి కార్డులను సైతం జారీ చేశామన్నారు. ఎస్ ఐ ఆర్ పై నిర్లక్ష్యాన్ని నిర్లిప్తతను వీడి కేంద్ర ఎన్నికల సంఘం సూచిస్తున్న మేరకు ఎన్ని మరియు తీసుకొని వాటిని నింపి బిఎల్ఓ లకు అందజేయాలని పిలుపునిచ్చారు. భూపాలపల్లి మస్జిద్ కమిటీ అధ్యక్షుడు వలి హైదర్, సభ్యులు సాదిక్ పాషా, వలి పాషా, మహమ్మద్ షాహ్, షాజహాన్, మహాదేవ్ పూర్ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, ఉపాధ్యక్షుడు ముజఫ్ఫర్ ఖాన్, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు అమినోద్దీన్, సాజిద్, అన్వర్, రహ్మతుల్లా ఖాన్, సలీం ఖాన్, ట్రైనర్ సయ్యద్ తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు




**పరకాల, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** “నిండు జీవితానికి రెండు చుక్కలు“ అనే నినాదంతో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పరకాల మున్సిపాలిటీ 9వ వార్డు బస్టాండ్ ఆవరణలో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ శైలజ, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.


# చిన్నారులకు చుక్కలు వేసిన వైద్య సిబ్బంది



**హనుమకొండ టౌన్, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండలోని చక్రవర్తి హాస్పిటల్ సమీపంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఏఎన్ఎమ్ సువర్ణ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది స్థానిక చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా చిన్నారి మానస్ విక్రాంత్‌కు వైద్య సిబ్బంది స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు. అనంతరం ఏఎన్ఎమ్ సువర్ణ మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అవగాహన కల్పించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. “ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా ఉండేందుకు ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక చర్యలు చేపట్టాం. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రజలందరూ సహకరించి ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య సిబ్బంది కోరారు.

# జులై 2లోగా డిగ్రీ ప్రవేశాలను నిర్ధారించుకోండి

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. సంతోష్ కుమార్






**పరకాల, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** దోస్త్ (DOST) ఆన్‌లైన్ ద్వారా మూడో విడతలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పరకాలలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు జులై 2లోగా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసి అలాట్‌మెంట్ ఆర్డర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. సంతోష్ కుమార్ సూచించారు. దఅలాగే మొదటి, రెండో, మూడో విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులు సీసీఓటీపీ (CCOTP) ప్రక్రియ ద్వారా అడ్మిషన్‌ను నిర్ధారించుకోవాలని తెలిపారు. విద్యార్థులు జులై 4లోగా ఒరిజినల్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (TC)తో పాటు అడ్మిషన్‌కు సంబంధించిన ఇతర జిరాక్స్ సర్టిఫికెట్లతో కళాశాలలో రిపోర్ట్ చేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి కళాశాల తరగతులను నూతన భవనంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# నూతన ఎస్ఐను కలిసిన ప్రజా సంక్షేమ వేదిక నాయకులు




**పరకాల, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా సంక్షేమ వేదిక సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు మడికొండ రఘుపతి, ఉపాధ్యక్షులు శనిగరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల పోలీస్ స్టేషన్‌లో నూతనంగా విధుల్లో చేరిన ఎస్ఐ రఘుపతి ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజా సేవలో విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ వేదిక నాయకులు రాజు, చెర్రీ, శివ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ లను సద్వినియోగం చేసుకోండి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్, జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఖైరతాబాద్ డివిజన్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ బడా గణేష్ సమీపంలోని గజ్జలమ్మ ఆలయం పక్కన ఉన్న గజ్జలమ్మ పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం గాంధీనగర్ లోని అంగన్వాడీ సెంటర్ ను సందర్శించారు. సెంటర్ లో మౌలిక సదుపాయాలతో పాటు టీవీ, విద్యార్థుల తల్లిదండ్రులతో అంగన్వాడీ టీచర్ల కమ్యూనికేషన్ సదుపాయం కోసం మొబైల్ వంటి సదుపాయాలను కిషన్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, స్థానిక సీనియర్ నాయకులు మానేకర్ చంద్రు బాబా పాల్గొన్నారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం తప్పనిసరిగా వ్యాయామం చేయడం అలవర్చుకోవాలని అన్నారు.


# కాటేపల్లికి దక్కిన అరుదైన గౌరవం

## రాష్ట్ర జోనల్ సెక్రటరీగా కాటేపల్లి రజనీకాంత్



**కల్లూరు, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :**అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర జోనల్ సెక్రెటరీగా కల్లూరు పట్టణానికి చెందిన కాటేపల్లి రజనీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్మల్ జిల్లా బాసర లోని వడ్డేపల్లి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా కాటేపల్లి రజినీకాంత్ ను శాలువలతో ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ అధ్యక్షత వహించారు. రెండవ సారిగా టీవీ పొలం రాజు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏబీఏపి ఆధ్వర్యంలో శబరిమల నారాయణ తోడు లో ఏర్పాటు చేసిన అన్నదాన మందిరం గురించి క్షుణ్ణంగా వివరించారు. రాష్ట్ర కార్యదర్శి దుశెట్టి భాస్కర్ కార్యదర్శి నివేదిక సమర్పించారు. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ నుంచి విచ్చేసిన గురుస్వాములు ప్రసంగించారు. అధ్యక్షులు పుల్లంరాజు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల్లో ఉత్తర నక్షత్రం రోజున స్వామి పేరుతో వివిధ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం జాతీయ అధ్యక్షులు కె అయ్యప్ప దాస్ ఎన్నికల అధికారిగా, రాచ రమేష్ ఏబి ఏపి పరిమనెంట్ ట్రస్టీ పరిశీలకులుగా ఉండి 2026-28 సంవత్సరాల ద్వి వార్షిక ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో డాక్టర్ తోకచిచ్చు వెంకట పుల్లంరాజు ఏకగ్రీవంగా రెండవ సారి ఎన్నికయ్యారు. అదేవిధంగా స్టేట్ కమిటీ లోకి కాటేపల్లి రజనీకాంత్ ని జోనల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ కార్యదర్శి బెల్లపు హరిప్రసాద్, జాతీయ ఉపాధ్యక్షులు బేతి తిరుమల రావు, కార్యదర్శి జి శేఖర్, మల్లాది బసవయ్య, ఆళ్ల వెంకటేశ్వరరావు, తెలంగాణ లోని అన్నిజిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు అని తెలిపారు.

# ముషీరాబాద్‌లో చుక్కల మందుకు చక్కటి స్పందన



**హైదరాబాద్, జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని వైద్యాధికారి డా.మనోజ్ రెడ్డి సూచించారు. సమాజంలో పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కరీంనగర్ 53వ డివిజన్‌లో లోతట్టు ప్రాంతాల పరిశీలన: ముంపు సమస్యల శాశ్వత పరిష్కారానికి రూ.25 కోట్లతో డీపీఆర్



**కరీంనగర్ టౌన్ జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 53వ డివిజన్‌లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ శ్వేత రమన్, మున్సిపల్ అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన ముందస్తు చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పర్యటన సందర్భంగా మంచిర్యాల చౌరస్తా నుంచి శర్మనగర్ వరకు ఉన్న లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు, మురుగు నీరు ఇళ్లలోకి చేరుతున్న సమస్యను స్థానికులు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను పరిశీలించిన మేయర్ సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు నగరంలోని అన్ని డివిజన్లలో మురుగు కాలువల పూడికతీత (సిల్ట్ తొలగింపు) పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల 51వ డివిజన్‌లో కూడా ఇదే తరహా పనులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. రోడ్లపైకి, ఇళ్లలోకి వర్షపు నీరు చేరే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద సుమారు రూ. 25 కోట్ల వ్యయంతో డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేసి, త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నగర ప్రజలకు పలు సూచనలు చేశారు. మురుగు కాలువల్లో ప్లాస్టిక్, చెత్త వేయవద్దని, పూడికతీత పనుల సమయంలో మట్టికన్నా ఎక్కువగా ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడుతున్నాయని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత కరీంనగర్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇంటింటి చెత్తను మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటోలకు మాత్రమే అందించాలని, ఆటోలు రాని ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్లు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మేయర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు.. పల్స్ పోలియో శిబిరాన్ని ప్రారంభించిన ఉప సర్పంచ్ రఘు




**మల్లంపల్లి మండలం, జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** మహ్మద్ గౌస్‌పల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో శిబిరాన్ని గ్రామ ఉపసర్పంచ్ రఘు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో వ్యాధి నుంచి రక్షించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలకు పిల్లలను తీసుకెళ్లి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల, అంగన్‌వాడీ టీచర్ రజిత, ఆశా వర్కర్లు సుజాత, జయ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా మాజీ ప్రధాని పి.వి.నరసింహ రావు జయంతి వేడుకలు




**కరీంనగర్ టౌన్ జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధాని పి.వి, నరసింహారావు జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడాచైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, పి.వి.నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ.. తెలంగాణ ముద్దు బిడ్డ అయిన పివి నరసింహారావు బహుభాషా కోవిదుడు, ఆర్థిక సంస్కరణ కర్త అని, పివి నరసింహారావు జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వారికి నివాళులు అర్పిస్తూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా దేశవ్యాప్తంగా ఆర్థిక సంస్కరణలకు రూపు తీసుకువచ్చి,దేశాన్ని ఆర్థికంగా ముందంజలో నిలిపిన వ్యక్తి పి.వి. గారని, వారి ఆశయ సాధన కోసం, వారు చూపిన బాటలో, వారి అడుగుజాడల్లో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు నడవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు వెన్న రాజమల్లయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల ఉదయ్, వంగల విద్యాసాగర్, శుకూర్, నాగుల సతీష్,కుంభాల రాజ్ కుమార్, మాదాసు శ్రీనివాస్, సుదర్శన్, మాలోతు మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# 59 డివిజన్ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం..



**కరీంనగర్ టౌన్ జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు 59వ డివిజన్ కార్యాలయంలో పల్స్ పోలియో రోగనిరోధక కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్ చిన్నారులకు పోలియో చుక్కలు వేయిస్తూ వ్యాధి నిర్మూలనలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం మరియు మంగళవారం కూడా మా డివిజన్ కార్యాలయంలో ఈ రోగనిరోధక కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారుల తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించుకోవాలని డివిజన్ కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో పోలియో రహిత సమాజం నిర్మాణమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు.





# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ ప్రభాకర్

**తల్లాడ, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ పోలియో మహమ్మారిని శాశ్వతంగా నిలువరించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక డ్రైవ్ ల ద్వారా, అధికారిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు నిత్యం అవగాహన కల్పిస్తున్నారు ఈ క్రమంలోనే ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాలు జరుగుచున్నవి. కావున మన గ్రామంలో కూడా ప్రజలు అప్పుడే పుట్టిన చంటి బిడ్డ మొదలు ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు విధిగా, బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. వార్డు మెంబర్ గణేశుల ఆనందరావు, గ్రామ వైద్యాధికారి, ఏఎన్ఎం, స్థానిక బిఆర్ఎస్ నాయకులు మారెళ్ళ దేవేందర్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివాయిగూడెంలో పల్స్ పోలియో కార్యక్రమానికి శ్రీకారం..

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ బానోతు సునీత






**రఘునాథపాలెం, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం శివాయిగూడెం గ్రామంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బానోతు సునీత, ఉపసర్పంచ్ తేజావత్ శారదలు కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు సునీత మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామంలోని ప్రతి అర్హత కలిగిన చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త అరుణ, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

**యర్రబోయినపల్లి సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు**

**పల్స్ పోలియో కార్యక్రమంలో స్వయంగా చిన్నారులకు చుక్కలు వేసి అవగాహన కల్పించిన సర్పంచ్**





**కల్లూరు, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అనే నినాదంతో కార్యక్రమాన్ని ప్రారంభించి, తల్లిదండ్రులకు పోలియో నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. యర్రబోయినపల్లి గ్రామాన్ని పోలియో రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడలో నిరాశ్రయులకు బట్టల పంపిణీ






**సిరిసిల్ల జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా యువచైతన్య దీపం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని దేవాలయం చెరువు వెనుక భాగంలో గుడిసెల్లో నివసిస్తున్న నిరాశ్రయులకు ఆదివారం బట్టలు పంపిణీ చేశారు. కొంతమంది దాతలు తమకు అవసరం లేని, కానీ ఉపయోగించదగిన దుస్తులను ఫౌండేషన్‌కు అందజేయగా, వాటిని నిరాశ్రయులు, వృద్ధులు, చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతి పాల్గొని, సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు అవసరం లేని ఉపయోగకరమైన వస్తువులను అవసరమైన వారికి అందించి మానవత్వాన్ని చాటాలని పిలుపునిచ్చారు. నిరాశ్రయులకు అవసరమైన సహాయం అందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న విజయలక్ష్మిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**ధైర్యం చెబుతూ ఆరోగ్య పరిస్థితిపై ఆరా....**
**కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**



**కల్లూరు, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు పసుమర్తి వెంకయ్య సతీమణి పసుమర్తి విజయలక్ష్మిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం వారి నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఆమెకు ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నూరు సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు పాలేపు రామారావు, చెన్నూరు గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, గ్రామ వార్డు సభ్యులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించడం పట్ల కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# 50వ డివిజన్‌లో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం..

**చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కార్పొరేటర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు**





**కరీంనగర్ టౌన్ జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 50వ డివిజన్ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత ఘనంగా విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు పాల్గొని, చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు "పోలియో చుక్కలు వేయించడం అనేది ప్రతి తల్లిదండ్రుడి బాధ్యత అని, 5 ఏళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్తులో వ్యాధులు దరిచేరే అవకాశం ఉండదన్నారు, స్థానికులు తమ చిన్నారులను ఉత్సాహంగా పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి, చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, వైద్యాధికారులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హర్యాతండాలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం

**ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ స్వాతి, ఉపసర్పంచ్ శ్రీను నాయక్ పిలుపు**



**రఘునాథపాలెం, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**రఘునాథపాలెం మండలం హర్యాతండా గ్రామంలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి స్వాతి గారు, ఉపసర్పంచ్ శ్రీను నాయక్ గారు ప్రారంభించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వాతి, ఉపసర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో వ్యాధి నిర్మూలనలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆశ కార్య కర్త కె. సుజాత, అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ మాలోత్ ప్రసాద్, అజిమిరా శ్రీను, బానోత్ ప్రసాద్, మాలోత్ రాజా, భూక్యా రాజా, బానోత్ రామ్‌లాల్, బానోత్ మంగి తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. "ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బలమైన అడుగు" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# చిన్నారుల ఆరోగ్యమే గ్రామ భవిష్యత్....

**చెన్నూరులో పల్స్ పోలియోకు సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు శ్రీకారం**

**స్వయంగా పోలియో చుక్కలు వేసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన సర్పంచ్**



**కల్లూరు, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు స్వయంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు మాట్లాడుతూ, "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదాన్ని ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించి, ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించవచ్చని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సర్పంచ్ స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత కాలనీలు: కాలనీ ఏర్పడి 50 ఏళ్లైనా తప్పని డ్రైనేజీ కష్టాలు



**రామన్నపేట జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో దూసుకుపోతున్నా, దళిత కాలనీలు మాత్రం నేటికీ కనీస మౌలిక వసతులకు నోచుకోక అభివృద్ధికి ఆమడ దూరంలో కొట్టుమిట్టాడుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జల్లెల పెంటయ్య అన్నారు రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళిత కాలనీలలో సర్వే నిర్వహించి పలు సమస్యలు తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత కాలనీలు ఏర్పడి దాదాపు 50 ఏళ్లు గడుస్తున్నా, నేటికీ ఇక్కడ సరైన డ్రైనేజీ (మురుగునీటి పారుదల) వ్యవస్థ లేకపోవడం స్థానిక ప్రజల దుర్భర స్థితికి అద్దం పడుతోందని సరైన డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరంతా వీధుల్లోనే నిలిచిపోతోందని దీంతో కాలనీలన్నీ బురదమయంగా మారి, నడవడానికి కూడా వీల్లేని పరిస్థితి ఏర్పడిందని అవేదన వ్యక్తం చేశారు నిలిచిన మురుగునీటి వల్ల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయి.. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారు. 50 ఏళ్ల చరిత్ర ఉన్న కాలనీపై ఈ స్థాయి వివక్ష చూపడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన ఈ దళిత కాలనీలో శాశ్వత డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటి సభ్యులు మాజీ ఎంపిపి నాగటి ఉపేందర్ పార్టీ సీనియర్ నాయకులు బండ జగన్మోహన్ రెడ్డి, బోయిని మల్లేష్, నేమనంది లింగయ్య, నాగటి మహేష్, ఏభూషి సాయిలు , నాగటి నరేష్, నోముల లక్ష్మమ్మ, లింగయ్య పాల్గొన్నారు.



# ఆర్మూర్‌లో ఉర్దూ ఉపాధ్యాయుడిపై దాడిని ఖండించిన కరీంనగర్ ఏఐఎంఐఎం





**కరీంనగర్ జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):**
నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఓ ఉర్దూ ఉపాధ్యాయుడిపై బీజేపీ నాయకుడు దాడి చేసిన ఘటనను కరీంనగర్ ఏఐఎంఐఎం తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడిపై దాడి జరగడం అత్యంత బాధాకరమని అన్నారు. బాధిత ఉపాధ్యాయుడికి న్యాయం జరిగేలా, విద్యార్థుల గౌరవం మరియు విద్యా వ్యవస్థ ప్రతిష్ఠను కాపాడేలా నిందితుడిపై చట్టప్రకారం సాధ్యమైనంత కఠిన చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌ను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో టౌన్ జనరల్ సెక్రటరీ బర్కత్ అలీ, 61వ డివిజన్ కార్పొరేటర్ అతీఫ్ అతీనా, 65వ డివిజన్ కార్పొరేటర్ మోసిన్ మొహియుద్దీన్, 33వ డివిజన్ జనరల్ సెక్రటరీ అజహర్ దబీర్, ఏఐఎంఐఎం సీనియర్ నాయకుడు ముజీబ్ భాయ్, ఇజాజ్ (ఇస్లాంపురా), యాకూబ్ భాయ్ (సలేహ్‌నగర్ ఏఐఎంఐఎం అధ్యక్షుడు), సుధాకర్, నౌమాన్ అహ్మద్ (65వ డివిజన్ అధ్యక్షుడు) తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే లేదా చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని, ఇలాంటి ఘటనల్లో నిందితులపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను కోరారు.

# విజయ సంకల్ప యాత్ర ఏర్పాట్లను పరిశీలించిన టీయూఎఫ్ రాష్ట్ర బృందం




**కరీంనగర్ జిల్లా జూన్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** టీయూఎఫ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్) ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న విజయ సంకల్ప యాత్రకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ నాయకత్వంలో రాష్ట్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. యాత్రలో భాగంగా టోల్‌గేట్ల వద్ద అనుమతులు, సభా స్థలం, రవాణా, ఇతర ఏర్పాట్లపై రాష్ట్ర నాయకులు సమీక్ష నిర్వహించారు. కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత బాధ్యులకు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి యాత్రకు హాజరయ్యే ఉద్యమకారులు సమయపాలన పాటించాలని, ముందుగానే బయలుదేరాలని కోరారు. ప్రయాణ సమయంలో వాహనాలను నిదానంగా, జాగ్రత్తగా నడుపుతూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. అన్ని జిల్లాల నాయకులు, ఉద్యమకారులు సమన్వయంతో పాల్గొని విజయ సంకల్ప యాత్రను ఘనవిజయం చేయాలని టీయూఎఫ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్ విజ్ఞప్తి చేశారు.

# మొరంపల్లి బంజరలో తేజేశ్వర్ రెడ్డి - కీర్తి రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకలు..

**నవ దంపతులను ఆశీర్వదించిన రఘునాథపాలెం మండల ప్రజాప్రతినిధులు**

**మొరంపల్లి బంజర: భద్రాద్రి కొత్తగూడెం మొరంపల్లి బంజరలో తేజేశ్వర్ రెడ్డి - కీర్తి రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకలు.. నవ దంపతులను ఆశీర్వదించిన రఘునాథపాలెం మండల ప్రజాప్రతినిధులు**

**మొరంపల్లి బంజర, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొరంపల్లి బంజరలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో తేజేశ్వర్ రెడ్డి – కీర్తి రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రఘునాథపాలెం మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై నవ వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా హర్యాతండా గ్రామ సర్పంచ్ బానోత్ స్వాతి – రమేష్ దంపతులు, ఉపసర్పంచ్ శ్రీను నాయక్, బాధ్యతండా ఉపసర్పంచ్ నునావత్ రవి, బానోత్ శ్రీను నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ మాలోతు ప్రసాద్, మండల అధ్యక్షుడు బానోత్ రమేష్ తదితరులు వివాహ రిసెప్షన్‌కు



హాజరయ్యారు. నవ వధూవరులను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం ప్రేమానురాగాలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా మొరంపల్లి బంజరలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో తేజేశ్వర్ రెడ్డి – కీర్తి రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రఘునాథపాలెం మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై నవ వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా హర్యాతండా గ్రామ సర్పంచ్ బానోత్ స్వాతి – రమేష్ దంపతులు, ఉపసర్పంచ్ శ్రీను నాయక్, బాధ్యతండా ఉపసర్పంచ్ నునావత్ రవి, బానోత్ శ్రీను నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ మాలోతు ప్రసాద్, మండల అధ్యక్షుడు బానోత్ రమేష్ తదితరులు వివాహ రిసెప్షన్‌కు హాజరయ్యారు. నవ వధూవరులను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం ప్రేమానురాగాలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక ఆశీర్వాదాలు అందించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా టిఎస్ చక్రవర్తి

- టిఎస్ చక్రవర్తి నియామకం పట్ల పలువురి హర్షం



**ఖమ్మం ప్రతినిధి, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్)** : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఖమ్మంకు చెందిన సీనియర్ జర్నలిస్టు నాయకులు టి.ఎస్ చక్రవర్తికి కీలక బాధ్యతలు దక్కాయి. ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా కమిటీల ఆమోదంతో ఆయనను రాష్ట్ర కమిటీ ఈసీ మెంబర్ గా నియమించారు. శనివారం ఖమ్మంలోని ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి సమక్షంలో నియామక ప్రకటన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం టిఎస్ చక్రవర్తి ఎన్నో సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర కమిటీలో ఆయనకు చోటు దక్కడం ఖమ్మం జిల్లాకు గౌరవకారణమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఆయన చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ధర్నాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకోసం కొన్ని సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న టి.ఎస్. చక్రవర్తి, జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు, మిత్రులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర స్థాయిలో మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయన ఎంపికపై జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# మున్నూరుకాపు కుటుంబంలో ఘనంగా ఓణీలు, పంచెకట్టు వేడుకలు

**చిన్నారులను ఆశీర్వదించిన మున్నూరుకాపు ప్రముఖులు**

**ఖమ్మం, ప్రతినిధి జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మున్నూరుకాపు కుటుంబంలో సంప్రదాయ వేడుకలు వైభవంగా జరిగాయి. ఖమ్మం నగరంలోని మొగిలి పాపిరెడ్డి గార్డెన్స్‌లో మున్నూరుకాపు సంఘం నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్ తోట రామారావు – గోవిందమ్మ దంపతుల కుమార్తె, అల్లుడు కందికొండ నాగవేణి – అరవింద్ కుమార్ దంపతుల కుమార్తె చి. హర్షిత్, కుమారుడు చి. హన్షజల ఓణీలు, పంచెకట్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, రాష్ట్ర నాయకులు పొదిల రవికుమార్, ఖమ్మం జిల్లా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, గౌరవ అధ్యక్షులు కొత్తా సీతారాములు తదితర ప్రముఖులు హాజరై చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. మున్నూరుకాపు సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు తోట రమేష్, తాజా మాజీ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ, సంఘం నాయకులు ఆకుతోట రాజశేఖర్, జివివిఎల్ నరసింహరావు, మహిళా నాయకురాలు హరికా పటేల్, తిరుమలశెట్టి జయప్రకాష్, చౌడం నరసింహరావు, దాసరి మధు, ఆకుల సురేష్ తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. సంప్రదాయాలు, కుటుంబ బంధాలకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలు ఆత్మీయ వాతావరణం లో ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి. పలువురు ప్రముఖులు చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# అడవిమల్లెల గురుకులంలో పీఎం శ్రీ నిధుల దుర్వినియోగంపై పూర్తి స్థాయి విచారణ

- అక్రమాలు రుజువైతే కఠిన చర్యలు తప్పవు: సొసైటీ జోనల్ అధికారి అపర్ణ





**పెనుబల్లి,28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో అడవిమల్లెల గురుకుల పాఠశాలలో పీఎం శ్రీ పథకం నిధుల దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణలపై గురుకుల సొసైటీ జోనల్ అధికారి అపర్ణ శనివారం పూర్తి స్థాయి విచారణ నిర్వహించారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, బిల్లులు, రికార్డులు, సంబంధిత పత్రాలను పరిశీలించి అధికారులు, సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. ఫిర్యాదుదారుల వాంగ్మూలాలను కూడా నమోదు చేసినట్లు సమాచారం. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిసింది. ఆరోపణలు నిజమని తేలితే నిధుల దుర్వినియోగానికి పాల్పడిన బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకునే అవకాశముందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.




# ఎస్సీ వర్గీకరణలో మాలలకు తీవ్ర అన్యాయం రోస్టర్ పాయింట్ల పునఃసమీక్ష చేయాలి: మంత్రి పొంగులేటికి మాల మహానాడు వినతి

**ఖమ్మం, ప్రతినిధి జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ వర్గీకరణ అమలు నేపథ్యంలో ప్రభుత్వం కేటాయించిన రోస్టర్ పాయింట్ల కారణంగా మాల, మాల ఉపకులాలకు విద్యా, ఉద్యోగ అవకాశాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మాల మహానాడు నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుతం అమలులో ఉన్న రోస్టర్ విధానంలో గ్రూప్-111 కేటగిరీలో మాలలకు కేటాయించిన 22వ రోస్టర్ పాయింట్ వల్ల విద్యా, ఉద్యోగ నియామకాలలో తీవ్ర నష్టం జరుగుతోందని వివరించారు. మాలల జనాభా




నిష్పత్తి, రాజ్యాంగబద్ధ హక్కులను దృష్టిలో ఉంచుకుని 22వ రోస్టర్ పాయింట్‌ను 16వ స్థానంలోకి తీసుకురావాలని, మొత్తం రోస్టర్ విధానాన్ని ప్రభుత్వం పునఃసమీక్షించాలని మంత్రిని కోరారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలకు న్యాయంగా దక్కాల్సిన అవకాశాలు దూరమవుతున్నాయని, ఈ సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతేటి వీరభద్రం, లింగాల రవికుమార్, వరద నరసింహా రావు, కొరివి దయానంద్, కామా ప్రభాకర్, దాసరి శ్రీనివాస్, కరాటే వేణు, జమ్మి వీరబాబు, గుమ్మడి కనకరాజు, పంబా నాగేశ్వరరావు, కొప్పుల సోమయ్య, పుష్పరాజ్, నాగేందర్, పోస్టల్ కృష్ణ, బిందె రమేష్, అయోధ్య, జి. అంజి, నారుమల్ల వెంకన్న, కొప్పుల రామారావు, పాగా యోనా తదితరులు పాల్గొన్నారు.


# సుడిగాలి పర్యటనలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య..

**పరామర్శలు, వివాహ వేడుకల్లో పాల్గొని ప్రజలకు మరింత చేరువ**

**అనారోగ్యంతో ఉన్న కౌన్సిలర్‌ను పరామర్శించి.. పలు వివాహ, రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీస్సులు**

**సత్తుపల్లి, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం సత్తుపల్లి పట్టణం, మండలంలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. అనారోగ్యంతో ఉన్న ప్రజాప్రతినిధిని పరామర్శించడంతో పాటు వరుసగా పలు వివాహ, రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మొదటగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర టాకీస్ రోడ్డులో మాజీ ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు సతీమణి, 17వ వార్డు కౌన్సిలర్ కొత్తూరు తులసిని ఆమె నివాసంలో పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా





కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం సత్తుపల్లి మండలం రామానగరంలో యాగంటి సత్యనారాయణ (పెద్దసత్తిబాబు) చంద్రావతి దంపతుల కుమారుడు శ్రీకాంత్ , సౌందర్య రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. తదుపరి సత్తుపల్లి పట్టణంలో అడ్వొకేట్ షేక్ బుజ్జీ సాహెబ్ కుమార్తె షేక్ సబీన్ , కమ్యార్ (లంకా



గోపీనాథ్) వివాహ వేడుకలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన శ్రీరామ వెంకటేశ్వరరావు, మహేశ్వరి దంపతుల కుమార్తె కరిష్య విష్ణు వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ప్రజల సుఖదుఃఖాల్లో భాగస్వామిగా ఉండటం తన బాధ్యతగా భావిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, అద్దంకి అనిల్, చాంద్ పాషా, పర్వతనేని వేణు, సాలి విజయ్, శాంసన్, నాగేశ్వరరావు, గుండ్ర రఘు, జొన్నలగడ్డ విజయ్, వాసురెడ్డి, వాసు, గ్రామ నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సుడిగాలి పర్యటన ప్రజలలో ధైర్యాన్నిచ్చింది.

# ఎలక్ట్రిషియన్ల హక్కుల కోసం జేఏసీ ఏర్పాటు త్వరలో బంద్‌కు పిలుపు: కొండ బాల్ రెడ్డి




**హైదరాబాద్ జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ ప్రైవేట్ ఎలక్ట్రిషియన్స్ కమిటీ సమావేశం ఆదివారం రామంతపూర్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో PETU యూనియన్ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, GHPTEU అధ్యక్షుడు కొండ బాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు, ముఖ్య సలహాదారు ఉదయ్ భాస్కర్, జనరల్ సెక్రటరీ లాలు బాబు, ట్రెజరర్ ఆదినారాయణ, శేరిలింగంపల్లి అధ్యక్షుడు సాయిలు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామల శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కాసిం నాయుడు పాల్గొన్నారు. భాస్కర్, దామోదర్, సురేష్, సరూర్‌నగర్ అధ్యక్షుడు, జీడిమెట్ల అధ్యక్షుడు, బోడుప్పల్ అధ్యక్షుడు సంతోష్, రామంతాపూర్ మాజీ అధ్యక్షుడు గణేష్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యూనియన్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొండ బాల్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రిషియన్ల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, పెండింగ్ డిమాండ్ల సాధన కోసం అన్ని యూనియన్లను ఏకతాటిపైకి తీసుకువచ్చి జాయింట్ యాక్షన్ కమిటీ (JAC) ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలో సమావేశం నిర్వహించి బంద్ కార్యక్రమం తేదీని ప్రకటించి, కార్యాచరణను ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు. ఎలక్ట్రిషియన్ల సంక్షేమం కోసం అందరూ ఐక్యంగా పనిచేసి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ప్రతి అర్హుడి ఓటు ప్రజాస్వామ్యానికి బలం

**ప్రతి అర్హుడి ఓటు నమోదయ్యే వరకు అప్రమత్తంగా పనిచేయాలి**

**ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్**

**చించోడు గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పరిశీలన**



**షాద్ నగర్, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ ఆదివారం చించోడు గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులతో మాట్లాడి కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో నమోదు కావడం అత్యంత ముఖ్యమని, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఇది కీలకమని అన్నారు. రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని సూచించారు. జూలై 24 వరకు కొనసాగనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి బూత్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, జూలై 30న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తున్నందున ప్రజలు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువత తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, ఇతర వివరాల్లో మార్పులు ఉంటే వెంటనే నమోదు చేయించుకోవాలని సూచించారు. బూత్ స్థాయి ప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రతి కుటుంబాన్ని సంప్రదించి అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోవడం, వివరాల్లో పొరపాట్లు లేదా ఇతర లోపాలు గుర్తిస్తే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించాలని సూచించారు. ప్రతి బూత్‌లో పార్టీ నాయకులు, బూత్ కమిటీలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ మండల ఇన్‌చార్జిలు జితేందర్ రెడ్డి, కరుణాకర్, బాదేపల్లి సిద్ధార్థ, చించోడు గ్రామ సర్పంచ్ ఆర్. శ్రీనివాస్, ఎండీ బాబా, శ్రీధర్, శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎన్. రాజు, ప్రసాద్, శ్యాంప్రసాద్, జగదీష్, శేఖర్, రాజేందర్ రెడ్డి, రఘురాం, గిరిధర్, గౌస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నడికూడలో పల్స్ పోలియో కార్యక్రమం...

● ప్రారంభించిన సర్పంచ్, గ్రామ కార్యదర్శి






**నడికూడ,జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**నడికూడ మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మాలహాల్ రావు,పంచాయతీ కార్యదర్శి సాయిని బిక్షపతి చిన్నారికి పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు గ్రామంలో విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మలహాల్ రావు,ఉప సర్పంచ్ సంపత్, ఏ ఎన్ ఏంలు,ఆశా వర్కర్లు,అంగన్వాడి టీచర్లు పాలకవర్గ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల ఐక్యతే సమాజాభివృద్ధికి బాట

**డాక్టర్ పుంజాల వినయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ బీసీ సేన నేతలు**



**షాద్ నగర్, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ సమాజం రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింత బలోపేతం కావాలంటే ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సంవిధాన్ బచావో ఆల్ ఇండియా చైర్మన్ డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఫామ్‌హౌస్‌లో జాతీయ బీసీ సేన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్యాట జయ శ్రీకాంత్ తన బృందంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక, సేవా కార్యక్రమాల గురించి జయ శ్రీకాంత్ డాక్టర్ వినయ్ కుమార్‌కు వివరించారు. అనంతరం బీసీల అభ్యున్నతి, భవిష్యత్ కార్యాచరణ, సామాజిక సాధికారత, రాజకీయ ప్రాధాన్యత పెంపు వంటి అంశాలపై ఇరువురి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ మాట్లాడుతూ, తన తండ్రి దివంగత పుంజాల శివశంకర్ బీసీల సంక్షేమం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. బీసీ వర్గాల అభివృద్ధి కోసం సమిష్టి కృషి అవసరమని, కులాలు, ప్రాంతాల పేరుతో విభజన కాకుండా ఒకే వేదికపైకి వచ్చి తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా పరంగా బీసీలు మరింత ముందుకు రావడానికి సంఘటిత శక్తి ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. బీసీ సమాజ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. జాతీయ బీసీ సేన నాయకులు మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం, విద్యా మరియు ఉపాధి అవకాశాల పెంపు కోసం సంస్థ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ పథకాలు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరంపల్లి ఉపసర్పంచ్ మున్నూరు మహేందర్, గంగ్రాతి బాలకృష్ణ, ఎంగన్నోళ్ల ప్రవీణ్ కుమార్, చక్రి, శ్రీధర్, అనిల్, శేఖర్, నరేష్, భాను పాల్గొన్నారు.

# ఎస్ఐ బదిలీ కావడం బాధాకరం..

● బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి తిరుపతి

**నడికూడ,జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** దామెర మండల ఎస్ ఐ గా కొంక అశోక్ గడిచిన రెండున్నర సంవత్సరాల పాటు దామెర మండలంలోని 14 గ్రామాలు, నడికూడ మండలం లోని 4 గ్రామాల ప్రజలకు సూపరిచితంగా ఉంటూ,పోలీస్ అంటే ఒక నమ్మకం పోలీస్ అంటే ఒక ధైర్యం అని,రెండు మండలాల ప్రజలకు ఆయన సేవలు అంకితం చేశారని బిఆర్ఎస్ నడికూడ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి కొనియాడారు. గ్రామాల్లో పోకిరిల ఆగడాలు అదుపులో ఉన్నాయంటే అందుకు కారణం ఎస్సై అశోక్ చొరవతోనే అని వివిధ గ్రామాల్లో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఆయన దామెర నుండి వేరే పోలీస్ స్టేషన్ కు బదిలీకావడం చాలా బాధాకరం అని ఆయన సేవలు మరువలేనివని ఉదాహరణకు గడిచిన కొన్ని రోజులక్రితం దామెర పోలీస్ స్టేషన్ లో ఒక ప్రైవేట్ టెంపర్వరి డ్రైవర్ గా పనిచేసిన రాజు చనిపోయిన విషయం తెలుసుకొని చలించిపోయిన ఆయన దహనకార్యక్రమాలు మండే ఎండను సైతం లెక్కచేయకుండా పాడెను తన భుజాలపై మోసి తనసొంత ఖర్చులతో దహనకార్యక్రమాలు చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే వివిధ గ్రామాల్లో పోకిరిల ఆగడాలకు చెక్ పెట్టి సూపర్ పోలీస్ అని ప్రజల్లో మంచిపేరు సంపాదించుకున్నారు. ఏదైనా సమస్యతో స్టేషన్ కు వెళితే అది తప్పొ రైటా అని ఆయనే స్వయంగా తెలుసుకొని న్యాయబద్ధంగా వ్యవహరించే గొప్పమనసున్న పోలీస్ అధికారి రెండుమండలాల ప్రజలకు ఏ కష్టం వచ్చినా దాన్ని తీర్చేందుకు తమకు దామెర ఎస్సై కొంక అశోక్ ఉన్నారన్న నమ్మకం ప్రజల్లో ఆయన కల్పించారని ఆయన ముందు ముందు ఎన్నో విజయాలతో ఎన్నో ఉన్నతమైన పదవులతో ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నానని లింగాల తిరుపతి తెలియజేశారు.

# అర్హులైన పేదలకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలి

● సీపీఎం పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ డిమాండ్





**షాద్ నగర్, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే కేటాయించాలని, ప్రస్తుతం నెలకొన్న సమస్యలను మున్సిపల్ అధికారులు తక్షణమే పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూమ్ కాలనీలను సందర్శించిన సందర్భంగా ఆయన స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, ఇళ్లు ఉన్న పలువురికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించడంతో వారు ఇళ్లకు తాళాలు వేసి ఖాళీగా ఉంచుతున్నారని ఆరోపించారు. మరోవైపు నిజంగా ఇల్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్నప్పటికీ వారికి అధికారిక కేటాయింపులు జరగలేదని తెలిపారు. అర్హుల ఎంపికలో ప్రభుత్వం, స్థానిక పాలకవర్గం పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని కోరారు. కాలనీలో విద్యుత్, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వంటి కనీస మౌలిక వసతులు సక్రమంగా లేవని, ఎక్కడ చూసినా చెత్తకుప్పలు, మురుగునీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి, తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళల్లో దొంగతనాలు పెరుగుతున్నాయని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని, పోలీసులు కాలనీలో రాత్రిపూట క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులు కూడా కాలనీలో నివసిస్తున్నారని పేర్కొన్నారు. ఇళ్లు ఉన్నవారికి కాకుండా, ఇల్లు లేని నిజమైన పేదలను గుర్తించి వారికి మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై సమగ్ర విచారణ జరిపించి, అర్హులైన వారికే ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని శ్రీను నాయక్ విజ్ఞప్తి చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే దశలవారీగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి. లక్ష్మి, పారిజాత రాజు, ఆంజనేయులు గౌడ్, లక్ష్మి, మహమ్మద్ బాబు, అంజమ్మ, పార్వతమ్మ, కావలి రాజు, శీను, కె. మహేశ్వరి, ఎస్. లక్ష్మి, నిరంజన్ గౌడ్ పాల్గొన్నారు.

# చేపలు వేటకు వెళ్లి యువకుడు కరెంట్ షాక్‌తో మృతి



**చిట్యాల జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం కాల్వాపల్లి గ్రామానికి చెందిన మేకల రాజు (32) అనే యువకుడు కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు చిట్యాల ఎస్సై సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. మృతుడి తల్లి మేకల దేవక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఘటన వివరాలు:పోలీసుల కథనం ప్రకారం.. కాల్వాపల్లి గ్రామానికి చెందిన మనుబోతుల రఘుపతి, బిస్కుల ఇశాంత్, ఏదుల రంజిత్, భుక్యా సమ్మయ్యలు (ఆదివారం) ఉదయం 9:30 గంటల ప్రాంతంలో మానేరు వాగుకు చేపల వేటకు వెళ్తూ, మేకల రాజుకు ఫోన్ చేసి రమ్మని పిలిచారు. రాజు మొదట నిరాకరించినప్పటికీ, వారు బలవంతంగా ఒప్పించి తమతో తీసుకెళ్లారు. మానేరు వాగు వద్ద అక్రమంగా మోటార్ స్టార్టర్ ఫ్యూజ్ నుండి కరెంట్ తీగలను లాగి, నీటిలో కరెంట్ షాక్ పెడుతూ చేపలు పట్టడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఉదయం 11:30 గంటల ప్రాంతంలో ఒక కట్టె పుల్ల కరెంట్ వైరుకు అడ్డుగా రాగా, ఒడ్డున నిలబడిన రాజును పిలిచి దానిని తీయాల్సిందిగా వారు కోరారు. ప్రమాదం పొంచి ఉందని తెలిసి కూడా నిర్లక్ష్యంగా రాజు చేత ఆ కట్టెను తీయించడంతో, అతనికి బలమైన కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కేసు నమోదు – దర్యాప్తు:నిందితులు ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా, గతంలో కూడా ఇలాగే అక్రమంగా కరెంట్ షాక్ పెట్టి చేపలు పడుతుండేవారని మృతుడి తల్లి దేవక్క తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకుపై చట్టరీత్యా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్.ఐ. సతీష్ తెలిపారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# పోలియో నివారణకు రెండు చుక్కలు..

**బూర్గుల గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం..**

**చిన్నారుడికి పోలియో చుక్కలు వేస్తున్న అంగన్వాడీ టీచర్ కే. శ్రీలత..**



**షాద్ నగర్, జూన్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**

పోలియో నివారణకు రెండు చుక్కలు నిండు జీవితం అనే సందేశంతో 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కల వేయాలని బూర్గుల అంగన్వాడీ టీచర్ శ్రీలత అన్నారు. ఆదివారం ఫరూఖ్ నగర్ మండలంలోని బూర్గుల పీహెచ్ సి లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో నివారణలో భాగంగా శీ నుండి 5 సంవత్సారాల వయస్సు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో,ఆశ వర్కర్ సునీత మమత పాల్గొన్నారు.

# ఆ హీరోతో నటించాలంటే చాలా భయమేసింది



టాలీవుడ్ హీరోయిన్ నభా నటేష్ ఇప్పుడు చాలా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె నాగబంధం అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్, రాబోయే ప్రాజెక్టులు, వివిధ సహనటులతో కలిసి పనిచేసిన అనుభవాలపై ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ప్రధానంగా, కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ తో తన తొలి సినిమా షూటింగ్ అనుభవం గురించి ఆమె మాట్లాడారు.ప్రస్తుతం నాభా నటేష్ నాగబంధం అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ కథ తనని ఎంతగానో ఆకట్టుకుందని, పాత జానపద కథలను, ఫెయిరీ టేల్స్ ను గుర్తుచేస్తుందని ఆమె తెలిపారు. గతంలో ఏ చిత్రంలోనూ అన్వేషించని కొన్ని అంశాలను నాగబంధం ద్వారా చూపించనున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ చిత్రంతో పాటు స్వయంభు అనే మరో ఫాంటసీ చిత్రంలో కూడా ఆమె నటిస్తున్నారు. నాగబంధం కన్నా ముందే స్వయంభుకు సంతకం చేశానని, మైథలాజికల్ లేదా పీరియాడిక్ స్పేస్ లో తనకు అదే తొలి అనుభవమని నాభా నటేష్ వివరించారు. ప్రస్తుతం నాభా నటేష్ నాగబంధం అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ కథ తనని ఎంతగానో ఆకట్టుకుందని, పాత జానపద కథలను, ఫెయిరీ టేల్స్ ను గుర్తుచేస్తుందని ఆమె తెలిపారు. గతంలో ఏ చిత్రంలోనూ అన్వేషించని కొన్ని అంశాలను నాగబంధం ద్వారా చూపించనున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ చిత్రంతో పాటు స్వయంభు అనే మరో ఫాంటసీ చిత్రంలో కూడా ఆమె నటిస్తున్నారు. నాగబంధం కన్నా ముందే స్వయంభుకు సంతకం చేశానని, మైథలాజికల్ లేదా పీరియాడిక్ స్పేస్ లో తనకు అదే తొలి అనుభవమని నాభా నటేష్ వివరించారు.స్వయంభు సెట్స్ లోకి అడుగుపెట్టినప్పుడు, కాస్ట్యూమ్స్ ధరించినప్పుడు టైమ్ ట్రావెల్ చేసిన భావన కలిగిందని, ఆ వాతావరణం చాలా అందంగా ఉందని ఆమె అన్నారు. స్వయంభులో తన పాత్ర పార్వతితో పోలిస్తే చాలా భిన్నంగా, శక్తివంతంగా ఉంటుందని తెలిపారు.

## ఈ సినిమా చివరి 20 నిమిషాలు నాకు మళ్లీ మళ్లీ చూడాలని పిస్తుంటుంది




సూపర్ హీరో తేజ సజ్జ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హనుమాన్. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పై కె.నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా 2024లో విడుదలై రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో పాన్ ఇండియా ఘన విజయాన్ని సాధించింది. ఈ చిత్రాన్ని జూన్ 25న 3ఙలో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ 3ఙ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ ఈ వేడుకకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. హనుమాన్ 3ఙ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ.. మా నిర్మాతలు నిరంజన్ రెడ్డి గారు, చైతన్య రెడ్డి గారు చాలా ప్యాషనేట్‌గా తెలుగు ప్రేక్షకులకు కొత్త టెక్నాలజీతో మంచి సినిమా చూపించాలని భావించి హనుమాన్ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పుడు హనుమాన్ 3ఙ రూపంలో వస్తోంది. దయచేసి మీరందరూ జూన్ 25న థియేటర్లకు వచ్చి సినిమా చూడండి. ఈ సినిమాలో చివరి 20 నిమిషాలు నాకు మళ్లీ మళ్లీ చూడాలనిపిస్తుంటుంది. హనుమంతుడు నా బెస్ట్ ఫ్రెండ్. ఆయనను మళ్లీ ప్రత్యక్షంగా చూసిన ఫీలింగ్ ఈ సినిమా ఇస్తుంది. అందరూ కలిసి జూన్ 25న థియేటర్లకు రండి. ఈ సినిమాకు పనిచేసిన ప్రశాంత్ వర్మ గారు, తేజ , అందరికీ ఆల్ ది బెస్ట్. ఈ సినిమాను కుటుంబ సమేతంగా చూడొచ్చు. టీమ్ మొత్తానికి నా శుభాకాంక్షలు అని అన్నారు.సూపర్ హీరో తేజ సజ్జ మాట్లాడుతూ.. నేను కూడా మీతో పాటు ఇప్పుడే మొదటిసారి ఈ 3ఙ ట్రైలర్‌ను చూశాను. నిరంజన్ గారు, చైతన్య గారు ఎంతో కష్టపడి దీనిని సిద్ధం చేశారు. ఇప్పటివరకు వారు పడిన శ్రమ ఎంత గొప్పదో ఇప్పుడు అర్థమైంది. 3ఙ చాలా అద్భుతంగా వచ్చింది. ఇది అందరినీ ఎంతగానో అలరిస్తుందని ఆశిస్తున్నాను. నేనూ మీలాగే మళ్లీ థియేటర్లలో ఈ సినిమాను 3ఙలో చూడటానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఈ టీమ్‌ను మళ్లీ కలవడం ఒక రీయూనియన్‌లా అనిపించింది. ఎంతో పుణ్యం చేసుకుంటే గానీ ఇలాంటి సినిమా దొరకదు. అలాంటి సినిమాలో నటించే అవకాశం రావడం, ప్రేక్షకుల ప్రేమాభిమానాలు పొందడం నా అదృష్టం. సాయి దుర్గ తేజ్ గారు, నిరంజన్ గారి కాంబినేషన్‌లో వస్తున్న సంబరాల ఏటిగట్టు చిత్రానికి ఆల్ ది బెస్ట్. ఆ సినిమాపై ఇప్పటికే మంచి క్రేజ్ ఉంది. జూన్ 25న హనుమాన్ 3ఙ విడుదలవుతోంది. అందరూ తప్పకుండా థియేటర్లలో చూసి ఎంజాయ్ చేయండి.

## డైరెక్టర్ లవర్ చెప్పిందని నా సీన్స్ తగ్గించేశారు.



పూనమ్ కౌర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చేసింది కొన్ని సినిమాలే అయినా తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటుంది పూనమ్ కౌర్. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో చేసిన కొన్ని కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. తన సినీ జీవితానికి సంబంధించిన అనేక తెలియని కోణాలను, వ్యక్తిగత ఆకాంక్షలను పంచుకుంది పూనమ్ కౌర్. నటన రంగంలోకి అనుకోకుండా వచ్చినట్లు తెలిపిన పూనమ్, తన అసలు లక్ష్యాలు, బాలీవుడ్‌లో ఎదురైన చేదు అనుభవాలు, ప్రముఖులతో సమావేశాలు, ఒక సినిమా గురువుతో జరిగిన విచిత్ర సంభాషణ గురించి పంచుకుంది. పూనమ్ కౌర్ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే సినిమాలపై పెద్దగా ఆసక్తి చూపలేదని తెలిపింది. తన తల్లి పడిన కష్టాలను చూసి, కపిల్ సిబల్ లేదా రామ్ జేఠ్ మలానీ వంటి ప్రభావవంతమైన లాయర్‌గా మారాలని కలలు కన్నానని ఆమె తెలిపింది.ఒకానొక సందర్భంలో తాను నివసిస్తున్న భవనం తన తండ్రిది అని, ఆయన మరణానంతరం తన తల్లి ఆస్తి కోసం ఏడేళ్లపాటు పోరాడారని గుర్తుచేసుకుంది. లాయర్ కావడానికి ఎన్ఐఎఫ్‌టీ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ), నాల్సార్ (నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్) ప్రవేశ పరీక్షలు రాశానని, నాల్సార్‌లో అవకాశం వస్తే సినిమా వైపు వచ్చేదాన్ని కాదని ఆమె స్పష్టం చేశారు. నటనను తాను కేవలం “పార్ట్-టైమ్ జాబ్” లాగానే చూశానని చెప్పుకొచ్చింది. అలాగే పూనమ్ కౌర్ బాలీవుడ్‌లో తన మొదటి సినిమా అనుభవాన్ని పంచుకుంది. ఒక పెద్ద ఖాన్ బంధువు తీస్తున్న సినిమాలో హీరోయిన్‌గా అవకాశం వచ్చింది.అయితే, షూటింగ్ సమయంలో తనకు జరిగిన అవమానాలను ఆమె చెప్పుకొచ్చింది. కావాలనే తన సన్నివేశాలను తగ్గించడం, తన మేకప్‌ను మార్చడం, ఒక ప్రత్యేక నటి (దర్శకుడి ప్రియురాలు)కి అనుకూలంగా వ్యవహరించడం వంటివి జరిగాయని ఆమె తెలిపింది. పది రోజుల షూటింగ్ ఆగిపోయిన తర్వాత, దర్శకుడి తీరును నిరసిస్తూ ఆమె ఆ సినిమా నుంచి బయటకు వచ్చేశా.. ఆ సినిమా వివేక్ అగ్నిహోత్రికి చెందినదని ఆమె తెలిపింది. ఆ సమయంలో

## నాకు చాలాఇష్టమైన హీరోయిన్ ఆమె



ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. శకుని పాత్రను “అనుకూల శత్రువు”గా వివరిస్తూ, అతనిలోని సంక్లిష్టతను తెలియజేశారు. కౌరవులతో ఉంటూనే వారి నాశనాన్ని కోరుకున్న శకుని, తన సోదరుల మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని దృఢంగా నిశ్చయించుకున్నాడని అన్నారు. తన తండ్రి వెన్నుముకతో పాచికలు తయారుచేసి, వాటితో కౌరవ సంహారాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ పాత్రలో ఉన్న కఠినత్వం, ఆవేశం, అంతర్గత సంఘర్షణ దానిని ఒక చిరస్మరణీయ మైన పాత్రగా నిలుపుతుందని వివరించారు. సినీ రంగంలో శకుని పాత్రధారణ గురించి మాట్లాడుతూ, ముదిగొండ లింగమూర్తి ,చిలకలపూడి సీతారామాంజనేయులు (జూ=) మధ్య జరిగిన ఒక ఆసక్తికరమైన సంఘటనను ఉదహరించారు. ఖ౦ రెడ్డి శకుని పాత్ర కోసం తొలుత ముదిగొండ లింగమూర్తి పేరును సూచించినప్పటికీ, చివరికి జూ= ని ఎంచుకున్నారు. జూ= లో “కొంచెం ఎంటర్టైన్మెంట్” కూడా ఉందని, అది శకుని పాత్రకు మరింత మెరుగులు దిద్దుతుందని కెవీ రెడ్డి అభిప్రాయపడినట్లు తెలిపారు. ఇది అప్పటి దర్శకుల వృత్తి నైపుణ్యం, వారి దూరదృష్టిని తెలియజేస్తుంది. ముదిగొండ లింగమూర్తి త్యాగయ్య, వేమన, పోతన, మహామంత్రి తిమ్మరుసు వంటి ఎన్నో గొప్ప పాత్రలను పోషించిన మహానటుడని, కెవీ రెడ్డికి రైట్ హ్యాండ్ అని కూడా ఈ సందర్భంలో ప్రస్తావించారు.అలాగే తనకు ఇష్టమైన హీరోయిన్ అలనాటి దిగ్గజ నటి రేఖ అని అన్నారు. ఆమె పట్ల ఉన్న విశేష ఆరాధనను, గౌరవాన్ని వెల్లడించారు. ఆమెను ఒక “గొప్ప తత్వవేత్త”గా వర్ణిస్తూ, ఆమె జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని లోతుగా విశ్లేషించారు. రేఖపై రాసిన కవితను పఠిస్తూ, ఆమె కళ్ళు “కామసూత్ర కాసారం” , “కరుణారస సాగరం” అని వర్ణించారు. ఆమె గుండెల్లో “కుతకుతలాడుతున్న లావా” ఉందని, చీకటిని పాయలుగా దువ్వి వేసినట్టున్న ఆమె “కృష్ణవేణి వంటి జడ”ను, దాని చివర వేలాడే “ప్రేక్షక హృదయాలు లాంటి జడగంటలు” గురించి వివరించారు. ఆమె చూపు మార్మికంగా, నవ్వు నర్మగర్భంగా, మాట తాత్వికంగా, మనిషి సామాన్యంగా ఉంటుందని తెలిపారు.రేఖ జీవితంలో ఎదుర్కొన్న బాధలు, ఆమెలోని తత్వజ్ఞానం ఆమె లోతుగా విశ్లేషించారు. రేఖపై రాసిన కవితను పఠిస్తూ, ఆమె కళ్ళు “కామసూత్ర కాసారం” , “కరుణారస సాగరం” అని వర్ణించారు. ఆమె గుండెల్లో ఇంటర్వ్యూలలో ప్రస్ఫుటంగా కనిపిస్తాయని, సత్యాన్ని భరించలేని ప్రపంచం కవిత్వాన్ని ఆస్వాదిస్తుందని, అబద్ధం కాబట్టి అని తెలిపారు.. భారత చలనచిత్ర వధూటి నుదుట నల్లని నామం రేఖ అని పేర్కొంటూ, ఆమె అనామిక ప్రేమికుల్లో తాను ఒకడినని స్పష్టం చేశారు.

## పెళ్లిపై తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెప్పిన నందిని రెడ్డి..



తెలుగు సినీ దర్శకురాలు నందిని రెడ్డి ఓ ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్, వ్యక్తిగత జీవితంపై అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన మొదటి సినిమా అలా మొదలైంది స్క్రిప్ట్ చెప్పే సమయం నుంచి విడుదలకు దాదాపు ఆరేళ్ల సమయం పట్టిందని, ఈ కాలం తన జీవితంలో అత్యంత కష్టమైన దశ అని ఆమె పేర్కొన్నారు. తన స్నేహితులు డాక్టర్లుగా స్థిరపడి, ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న సమయంలో తాను మాత్రం సినిమా కోసం పోరాడాల్సి వచ్చిందని, అప్పుడప్పుడు తాను తప్పు చేశానా అని కూడా అనిపించేదని నందిని రెడ్డి గుర్తుచేసుకున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడినప్పుడు, స్నేహితులు బిల్లులు కట్టేవారని, తాను పాకెట్ మనీ కోసం వరల్డ్ స్పేస్ కంపెనీలో రేడియో జాకీగా పనిచేసినట్లు తెలిపారు. అప్పుడు నెలకు 20,000 రూపాయలు వచ్చేదని, వాటితో తన టూ-వీలర్ పెట్రోల్ ఖర్చులు పోగా, కొంత మిగిలేదని వివరించారు. అలా మొదలైంది సినిమా కోసం మొదట 5 లక్షల రూపాయలు రెమ్యునరేషన్‌గా ఇచ్చారని, తరువాత తమిళ రైట్స్ అమ్ముడయ్యాక 20 లక్షలు అదనంగా లభించాయని ఆమె చెప్పారు. ఈ డబ్బుతో తన తల్లి పదేళ్ల పాత అప్పును తీర్చినట్లు నందిని రెడ్డి తెలిపారు. అప్పట్లో రౌడీ షీటర్లు ఇంటికి వచ్చి బెదిరించేవారని, సినిమా రిలీజ్ అయిన తర్వాత డబ్బు ఇస్తానని నమ్మకంగా చెప్పి వారిని పంపించేసి, సినిమా హిట్ అయ్యాక నిర్మాత దాము గారి నుంచి డబ్బు తీసుకొని అప్పు తీర్చినట్లు వివరించారు.

## ఆ స్టార్ హీరోయిన్ ఈ సీరియల్ నటి వదినా..



బుల్లితెరపై సీరియల్స్ ద్వారా తనదైన ముద్ర వేసిన నటి సుజిత. తెలుగు, తమిళం భాషలలో పలు సీరియల్స్ చేసిన ఆమె.. వదినమ్మగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ఇందులో తన సహజ నటనతో కట్టిపడేసింది. నిజానికి సుజిత.. చైల్డ్ ఆర్టిస్టుగా సినిమాల్లోకి అడుగుపెట్టింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన పసివాడి ప్రాణం సినిమాలో బాలనటిగా కనిపించింది. ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. చిరంజీవి నటించిన జై చిరంజీవా మూవీలో చిరు చెల్లిగా కనిపించింది. ప్రస్తుతం తమిళంలో పలు సీరియల్స్ చేస్తూ బిజీగా ఉంది. కానీ ఇప్పుడు సుజిత బ్యాగ్రౌండ్ గురించి సోషల్ మీడియాలో తెగ చర్చ నడుస్తుంది. ఆమె అన్న ఇండస్ట్రీలో ఫేమస్ డైరెక్టర్ అని మీకు తెలుసా.. ?.. అవును.. సుజిత అన్న పేరు సూర్య కిరణ్. ఇటీవలే సూర్య కిరణ్ అనారోగ్య సమస్యలతో మరణించారు.

దర్శకుడు సూర్య కిరణ్ భార్య ఒకప్పటి హీరోయిన్ కళ్యాణి. వీరిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కానీ కొన్నేళ్లకే ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకున్నారు. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సుజిత మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే తన అన్నా, వదిన విడిపోయారని తెలిపింది సుజిత. విడాకుల తర్వాత కళ్యాణి సినిమాలకు, సోషల్ మీడియాకు దూరంగా ఒంటరిగా ఉంటున్నారు. కానీ ఒకప్పుడు తెలుగులో ఆమె ఫేమస్ హీరోయిన్. 2000వ దశకంలో హోమ్లీ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. రాజశేఖర్ నటించిన శేషు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది.ఆ తర్వాత రవితేజ సరసన ఔను వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు, కబడ్డీ కబడ్డీ, వసంతం, దొంగోడు, లేత మనసులు వంటి ఎన్నో హిట్ చిత్రాల్లో నటించారు. గ్లామర్ షోకు దూరంగా ఉంటూనే.. హోమ్లీ లుక్ లో, తన నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది కళ్యాణి. ప్రస్తుతం ఆమె సినిమాలకు దూరంగా ఉంటున్నారు. కళ్యాణి దర్శకురాలిగా, నిర్మాతగా కొనసాగుతున్నారు.